ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
28-12-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 107 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి

## ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేసిన మన్మోహన్ సింగ్

■ ప్రధాని మోడీ



ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ప్రధాని నరేంద్ర మోడీ నివాళులర్పించారు. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మోడీ మీడియాతో మాట్లాడారు. ఆర్‌బిఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో సేవలందించారని కొనియాడారు. పివి హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారని, దేశం, ప్రజలపట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినదని మోడీ ప్రశంసించారు. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారని, ఎన్నోకీలక పదవులు అధిష్టించినా సాధారణ జీవితం గడిపారన్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడానని, తన తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని మోడీ స్పష్టం చేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన

■ సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ నివాళుల్పించారు. మన్మోహన్ సింగ్ జీ మనకు సంరక్షకుడు మరియు మార్గదర్శకుడు వీరి గురించి మనం ఎప్పుడూ గర్విస్తాం. దేశంలోని కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారు. అతను సేవ, సరళత మరియు అంకితభావానికి ఉదాహరణ. లక్షలాది కళ్లు తడిగా ఉన్నాయని కొనియాడారు.

## మాజీ ప్రధాని ఘన నివాళులు సీఎం రేవంత్ రెడ్డి




మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. అయన వెంట, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. సంపత్ కుమార్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాంనాయక్, అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, తదితరులు ఉన్నారు.

## దేశం విశిష్ఠ వ్యక్తిని కోల్పోయింఆది

■ మంత్రి పొంగులేటి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హోదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది.

# ఆర్థిక వ్యవస్థపై ఆయన ముద్ర



2 లో

**డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్‌బీఐ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, భారత ప్రధానిగా కీలక పదవులు నిర్వర్తించారు. ఆయన ఏం చేసినా దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలు తీసుకున్నారు. పీవీ నర్సింహారావుతో కలిసి చేసిన సంస్కరణలతో దేశం ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కింది. ఇక భారత 13వ ప్రధానిగా మన్‌మోహన్‌సింగ్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత ఎక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా గుర్తింపు పొందారు.**

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 27:**

13వ ప్రధానిగా (2004-2014) రెండు పర్యాయాలు పనిచేశారు. పూర్తికాలం ప్రధానిగా పనిచేసిన తొలి సిక్కు నేతగా గుర్తింపు పొందారు. ప్రధానిగా పనిచేసే సమయంలో దేశం అనేక ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాల్లో కీలక మార్పులు తీసుకువచ్చారు. ప్రధానిగా దేశ ఆర్థిక వృద్ధికి పటిష్టమైన బాటలు వేశారు. ప్రస్తుతం ప్రపంచంలో దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో నిలవడానికి ప్రధానిగా మన్‌మోహన్ సింగ్ వేసిన బాటలే కారణంగా చెప్పవచ్చు. మన్‌మోహన్‌సింగ్ ప్రధానిగా పనిచేసిన కాలంలో దేశ ఆర్థిక వృద్ధి 7 శాతం నుంచి 9 శాతంగా నమోదైంది. సింగ్ నాయకత్వంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగింది, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలిచింది. పన్నుల విధానాలను సరళీకృతం చేసి, పన్నుల పాలనను మరింత సమర్థవంతంగా మార్చారు. 2005లో ప్రవేశపెట్టిన ఈ పథకం, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి, ప్రజలకు కనీస పనీ, వేతనాలు అందించేలా రూపొందించబడింది. 2005లో ప్రారంభించిన ఈ చట్టం, ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కు ఇచ్చింది, తద్వారా పారదర్శకత మరియు ప్రభుత్వ వ్యూహాలపై నియంత్రణ పెరిగిందిప్రధానిగా మన్‌మోహన్‌సింగ్ దేశ ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టించారు. సేవారంగంలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ఆయన ప్రభుత్వం ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి అనేక పథకాలు తీసుకువచ్చింది. ఈ పథకాల ద్వారా ఆరోగ్య సేవలకు మరింత ప్రజాస్వామ్యాన్ని అందించే ప్రయత్నం జరిగింది.

# రేవంత్ ఒంటెద్దు పోకడలా...



2 లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను నిర్ణయాలను ఒక్కరే తీసుకోవడం లేదు.ముఖ్యమైన నిర్ణయాలన్నీ మంత్రి వర్గ సహచరులతో చర్చించిన తర్వాతనే నిర్ణయాన్ని వెలువరిస్తున్నారు. అయితే ఈ నిర్ణయాలు పార్టీకి బలోపేతానికి ఉపయోగపడతాయా? లేదా? అన్నది పక్కన పెడితే ఏకపక్షంగా మాత్రం నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రధానంగా ముఖ్యమైన అంశాల విషయంలో రేవంత్ అందరి అభిప్రాయాలను తీసుకునే ముందుకు వెళుతున్నారని నేతలే చెబుతున్నారు.

## రాష్ట్రపతి నిలయం ఆవరణలో మిట్టి కేఫ్



2 లో

- 15 మంది మానసిక, శారీరక, ఆరోగ్య వైకల్యం కలిగిన వ్యక్తులచే నిర్వహణ
- నూతనంగా నిర్మించిన రిసెప్షన్ సెంటర్ లో ఉచితంగా వసతి కల్పించిన అధికారులు
- శీతాకాల విడిది సందర్భంగా మిట్టి కేఫ్ ను సందర్శించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ చేయూత

## లోకేష్ చేతికి సైకిల్ హ్యాండిల్



**జయభేరి, విజయవాడ, డిసెంబర్ 27:**

ఎప్పుడో జరిగిందని అనుకుంటున్నా..ఇక తెలుగుదేశం పార్టీలో పూర్తిగా క్లారిటీ వచ్చేసింది. పార్టీ యావత్తూ ఇక నారా లోకేష్ చేతుల్లోనే ఉంది. పార్టీని బలోపేతం చేయడం కానీ, వచ్చే ఎన్నికల్లో గెలిపించడం కానీ ఇకఅంతా లోకేష్ మీదనే ఆధారపడి ఉంది. చంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ రానున్న ఎన్నికల్లో తన కుమారుడు లోకేష్‌ను ముందు పెట్టి రాజకీయాలను నడిపే అవకాశముంది. ఇప్పటికే లోకేష్ రాజకీయంగా రాటుదేలారు. ఎవరు ఏంటి? వ్యూహాలు ఏవిధంగా అమలు చేయాలన్న దానిపై ఫుల్లుగా ట్రైనప్ అయ్యారు. గత పదేళ్లుగా బ్యాక్ ఆఫీస్‌లో పనిచేస్తున్నప్పటికీ 2014 తర్వాత మాత్రమే ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లయింది.అయితే అందరిలాగా ఆయన ఓడిపోయిన చోట మళ్లీ పోటీచేయకుండా వేరే చోటకు భయపడి పరుగుపెట్టలేదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో ఓటమి పాలయినా అదే నియోజకవర్గంలో 2024లో గెలిచిమరీ సత్తా చాటారు. ఈవిజయం లోకేష్ కు సులువుగా లభించలేదు. టీడీపీకి కూడా చాలా రోజుల తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో విజయాన్ని అందించగలిగారు. తన తండ్రి చంద్రబాబు తరహాలోనే

...మిగతాది 2 లో

# అల్లు అర్జున్‌తో నన్ను పోల్చకండి



■ అమితాబ్ బచ్చన్

**జయభేరి, ముంబై, డిసెంబర్ 27:**

పుష్ప 2 సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్పై బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే అల్లు అర్జున్‌పై పలు సందర్భాల్లో బిగ్ బీ ప్రశంసలు కురిపించగా.. తాజాగా మరోసారి బన్నీ గురించి అమితాబ్ మాట్లాడారు. 15 ఏండ్లుగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌కు అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ షో 16 సీజన్ రీసెంట్‌గా ప్రసారమవుతోంది.ఈ షో తాజా ఎపిసోడ్లో కోల్కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా హాజరు అయ్యింది. అయితే షోలో భాగంగా అమితాబ్‌తో మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఇష్టమని తెలిపింది. దీనికి బీగ్ బీ స్పందిస్తూ.. నేను కూడా అల్లు అర్జున్‌కి అభిమానిని. ఆయనతో నన్ను పోల్చవద్దు. ఆయన నటించిన పుష్ప 2 చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మీరు చూడకపోతే వెంటనే చూసేయండి తాను ఎంతో టాలెంట్‌డ్ యాక్టర్. తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు అంటే బిగ్ బీ చెప్పుకోచ్చాడు.

# కేటీఆర్ కు మరోసారి ఊరట

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27 :**

తెలంగాణలో రాజకీయంగా కలకలం రేపిన ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వల్ప ఊరట లభించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాల ఉత్తర్వులను డిసెంబర్ 31 వరకు హైకోర్టు పొడిగించింది. తనపై నమోదైన కేసు కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు క్వాష్ పిటిషన్‌పై విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేయగా.. అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. పిటిషన్ విచారించిన హైకోర్టు తదుపరి విచారణ 31కి వాయిదా వేసింది. దాంతో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను అప్పటివరకూ అరెస్ట్ చేయకుండా హైకోర్టు ఊరట కల్పించింది. ఈకేసులో ఫిర్యాదుదారుడు దానకిశోర్ స్టేట్మెంట్‌ను ఏసీబీ రికార్డ్ చేసింది. దాంతో దానకిశోర్ స్టేట్మెంట్, ఏసీబీ కౌంటర్ నేడు హైకోర్టులో కీలకంగా మారుతుందని ప్రభుత్వం భావించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరినా హైకోర్టు తదుపరి ఉత్తర్వుల వరకు అరెస్ట్ చేయకూడదని చెప్పింది.తెలంగాణ ప్రతిష్టను

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## రేవంత్ ఒంటెద్దు పోకడలా...

నేతల నుంచి ఆయన నిర్ణయాలకు మద్దతు ఎక్కువగా కనిపిస్తుంది. పీసీసీ చీఫ్ నుంచి కీలకమైన మంత్రుల వరకూ ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారంటే అందరినీ కలుపుకుని వెళ్లడమే ఇందుకు ప్రధాన కారణం.. ప్రధానంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ ఫార్ములా కారు రేస్ విషయంలో కేసు నమోదు చేయడం కూడా మంత్రి వర్గ సమావేశంలోనే చర్చించి వారిని ఒప్పించగలిగారు. అయితే కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని ఒకరిద్దరు మంత్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ అంత సీన్ లేదని, బీఆర్ఎస్ నేతల అవినీతి బండారాన్ని బయటపట్టేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రేవంత్ రెడ్డి నచ్చ చెప్పారని తెలిసింది. కేటీఆర్ గత పదేళ్లుగా తెలంగాణ ప్రజల సొమ్మును ఎలా దోచుకుతిన్నదీ ప్రజలకు తెలయజేయవచ్చన్న కారణంతోనే కేటీఆర్ పై కేసు నమోదు చేశారన్నది కాంగ్రెస్ నేతల నుంచి వినిపిస్తున్నఒపీనియన్. సానుభూతి రాదని, కల్వకుంట్ల కుటుంబంపై జనంలో వ్యతిరేకత పెరుగుతుందని కూడా కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు. సరే.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం అంటే ఎన్నికలకు ముందు నుంచి ఆరోపణలు చేస్తుందే కాబట్టి, దానిపై జస్టిస్ చేత విచారణ చేయించాలని నిర్ణయించడం వరకూ సబబే. ఎందుకంటే తాము చేసిన ఆరోపణల విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చడానికి కమిషన్ ను ఏర్పాటు చేయడం వరకూ ఒకే. కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నా పెద్దగా రాజకీయ ఇబ్బందులుండవు. ఎందుకంటే సుదీర్ఘమైన విచారణ జరిపిన తర్వాత జస్టిస్ పినాకీ ఘోష్ సుదీర్ఘంగా విచరాన జరుపుతున్నారు. అందరినీ పిలిచి వారి అభిప్రాయాలతో పాటు సందేహాలను కూడా తెలుసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ రాజకీయ ప్రేరేపితం కాదని ప్రజలు నమ్మే వీలుంది. కానీ ఏసీబీ కేసు విషయంలో మాత్రం కొంత ప్రజల్లో అనుమానాలు కలిగే ఆస్కారం ఉంది. మరోవైపు తెలంగాణలో ఎన్టీఆర్ వంద అడుగల విగ్రహానికి స్థలం ఇస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ కూడా ఒకింత పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశముందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే బీఆర్ఎస్ కు తెలంగాణ సెంటిమెంట్ ను రాజేయడానికి ఇది ఉపయోగపడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే దీనిపై రాజకీయ రగడ ప్రారంభమయింది. తెలంగాణ జర్నలిస్టులు కొందరు దీనిపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ విషయంలోనూ అందరి అభిప్రాయాలను తీసుకుని దీనిపై నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. ఎన్టీఆర్ ను ఆంధ్రవాదిగా చూడరని, తెలుగు జాతికి కేరాఫ్ గా చూస్తారని రేవంత్ మంత్రులను, నేతలను ఒప్పించి భూమిని కేటాయిస్తే అది ఎంత వరకూ పార్టీకి లాభదాయకం? నష్టం? అన్న చర్చ జరుగుతుంది.

## ఆర్థిక వ్యవస్థపై ఆయన ముద్ర

2009లో పాఠశాల విద్యాహక్కు చట్టం ద్వారా 14 ఏళ్లలోపు పిల్లలకు విద్యను నిర్భంధం చేశారు. డాక్టర్ సింగ్ 2005లో అమెరికాతో డిఫెన్స్, పౌరాణికత, శాంతి పరిరక్షణలో మరింత సానుకూల సంబంధాలు ఏర్పరచారు. 2008లో, అణు ఒప్పందం భారతదేశానికి అమెరికాతో అణు శక్తి వినియోగంలో సహకారం అందించడానికి అనుమతించింది. సింగపూర్, చైనా, జపాన్, రష్యా వంటి దేశాలతో వాణిజ్య, రక్షణ సంబంధాలను మరింత బలపర్చారు.మన్మోహన్ సింగ్ యూపీ పాలనలో స్వతంత్రంగా అభిప్రాయాలు ప్రకటించడంలో ముందు నడిచారు. కొన్ని సందర్భాల్లో, ఆయన రాజకీయ విభేదాలు, ఆర్థిక వ్యవహారాలు, కొంత మందికి దుర్భేద్యంగా కనిపించాయి. ఆయన నాయకత్వంపై కొంతమంది విమర్శలు చేశారు. ప్రత్యేకంగా, ఆయన 'విశాల దృష్టి' లేకపోయిందని, ఇంకా 'మౌన నాయకత్వం' అనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. కానీ, ఆయన ఆధ్వర్యంలో ఆర్థిక రంగం, విదేశీ పెట్టుబడులు, అలాగే సామాజిక సంక్షేమ రంగాలలో సాధించబడిన విజయం, భారతదేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ స్థాయిలో బలోపేతం చేశారు. ప్రధానిగా భారతదేశం ఆర్థిక, సామాజిక, అంతర్జాతీయ రంగాలలో పెరుగుదల, పురోగతి సాధించింది. ఆయన యొక్క సానుకూల ఆర్థిక విధానాలు, ప్రజా సంక్షేమ పథకాలు, దేశంలో అనేక మార్పులను తీసుకువచ్చాయి.

## రాష్ట్రపతి నిలయం మిట్టి కేఫ్

మనం నిత్యం వివిధ రకాల శారీరక, మానసిక ఆరోగ్యవైకల్యంతో బాధపడుతున్న వ్యక్తులను, వారి ఆలనా పాలనలో సతమత మవుతున్న తల్లిదండ్రులను చూస్తుంటాం. అటువంటి పిల్లలను చేరదీసి , వారు తమ కాళ్లపై తాము నిలబడి, ఆర్థికంగా స్వశక్తితో నిలదొక్కుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను, శిక్షణను అందించుటకు ఏర్పడిన స్వచ్ఛంద సంస్థయే "మిట్టి కేఫ్" మానసిక శారీరక ఆరోగ్య వైకల్యం కలిగిన వారి పట్ల సమాజం దృష్టికి తెచ్చి, స్పందింప జేయుటకు ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్, సుప్రీం కోర్టు కాంప్లెక్స్, పలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 40 కి పైగా స్థలాలలో లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకురాలు స్వర్ణభ మిత్ర వివరించారు. ఈ Cafe లలో ప్రత్యేకంగా నెలకొల్పిన స్టాల్ నందు చే ఆధునిక శైలిలో చేతితో రూపొందించిన గృహ, కార్యాలయ అలంకరణ పరికరాలు, పిల్లల ఆట వస్తువులు, నోటు పుస్తకాలు, పెన్నులు విక్రయిస్తున్నారు. సామాజిక దృక్పథంతో ఏర్పాటు చేస్తున్న ఆలోచనను గుర్తించి, వాటి నిర్వహణకు CSR కింద పలు ప్రభుత్వ రంగ , ప్రయివేట్ కార్పోరేట్ సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కేఫ్ లను పలువురు సెలబ్రిటీస్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. బొల్లారం లోని రాష్ట్రపతి నిలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన రిసెప్షన్ సెంటర్ భవనంలో రాష్ట్రపతి నిలయం అధికారులు ఉచితంగా కేటాయించిన స్థలంలో ను నెలకొల్పారు. 15 మంది మానసిక శారీరక ఆరోగ్య వైకల్యం కలిగిన వ్యక్తులు ఈ కేఫ్ ను స్వయంగా నడుపుతున్నారు. వీరికి నెలకు (వారు చేసే విధులను బట్టి) 15 వేల నుండి 50 వేల రూపాయల వరకు వేతనంగా అందుతుంది. ఆర్థిక స్వావలంబన, ఆత్మ గౌరవం తో జీవించుటకు , కుటుంబాన్ని నడుపుటకు మిట్టి కేఫ్ అండగా ఉంటున్నట్లు నిర్వాహకురాలు స్వాతి జి తెలిపారు. మిట్టి కేఫ్ నందు సమోసా, చాట్, పకోడీ, మసాలా టీ, బిస్కట్లు, కాఫీ, మాగి, శాండ్ విచ్, పలు రకాల ఐస్క్రీమ్స్, ఇతర చిరుతిండ్లు స్వయంగా నాణ్యతతో రుచికరంగా తయారు చేసి , విక్రయిస్తున్నారు. రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించటానికి వచ్చే పర్యాటకులు తమ షెడ్యూల్ లో మిట్టి కేఫ్ ను కూడా చేర్చుకోవాలి. రాష్ట్రపతి నిలయం ఆవరణలో నెలకొల్పిన మిట్టి కేఫ్ కు అవసరమైన పెట్టుబడి, రెగ్యులర్ గా నడుపుటకు అయ్యే నిర్వహణ ఖర్చులను కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తో పాటు ఆస్ట్రేలియా న్యూజిలాండ్ బ్యాంకింగ్ గ్రూప్ లు భరిస్తున్నాయి. ఈ cafe ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యం లోని చొరవ తీసుకున్నది. వార్షికముగా రూ. 3646 లక్షలు టర్నోవర్ సాధిస్తామని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## కేటీఆర్ కు మరోసారి ఊరట

అంతర్జాతీయ స్థాయికి వెళ్లడానికి హైదరాబాద్ లో ఈ కార్ రేసింగ్ నిర్వహించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దాంతో గత బీఆర్ఎస్ హయాంలో కార్ రేసింగ్ నిర్వహించగా మంచి స్పందన వచ్చింది. మిగతా నగరాలు పోటీ పడుతున్నా హైదరాబాద్ కు ఛాన్స్ తీసుకుని ఘనంగా నిర్వహించారు. నెల్సన్ సంస్థ అయితే రూ.700 కోట్లు ప్రయోజనం పొందారని చెప్పింది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. కానీ ఆ సమయంలో నష్టం వచ్చిందని గ్రీన్ కో సంస్థ స్పాన్సర్షిప్ నుంచి తప్పుకోగా, ఈ కార్ రేస్ రద్దవుతుందని భావించి గత ప్రభుత్వం రూ.55 కోట్లు నిర్వహణ సంస్థకు చెల్లించింది. ఒకవేళ ఒప్పందం రద్దు అయితే భారీగా జరిమానా చెల్లించాల్సి వస్తుంది. ఒకవేళ బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చింటే ఈజీగా స్పాన్సర్ను తెచ్చేవారు. కానీ అన్ని రోజులు ఒకలా ఉండవు. ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 2018 కంటే ముందు ఎవరి మీద అయినా అవినీతి ఆరోపణలు వస్తే చాలు వెంటనే ఏసీబీ, సీబీఐ రంగంలోకి దిగి విచారణ జరిపేవి. కానీ 2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కు సవరణ తీసుకురావడంతో ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తికి సంబంధించిన హెచ్ వోడీ అనుమతిని ఏబీసీ తీసుకోవాలి. అయితే నేరుగా డబ్బులు తీసుకుంటూ దొరికిపోతే మాత్రం ఎవరి అనుమతి అవసరం లేదు. ఈకార్ రేసింగ్ హైదరాబాద్ విషయంలో డబ్బులు చేతులు మారలేదు. ఆరోపణలు రావడంతో విచారణకు సంబంధించి గవర్నర్ అనుమతి కోరారు. నెల తరువాత గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ అనుమతి ఇవ్వడంతో మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, HMDA చీఫ్ ఇంజినీర్ పై కేసు నమోదు చేశారు. క్యాబినెట్ అనుమతి లేకుండా, ఆర్బీఐ పర్మిషన్ తీసుకోకుండా రూ.55 కోట్లు ఓ సంస్థకు చెల్లించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే హెచ్ఎండీఏ చైర్మన్ గా అప్పటి సీఎం కేసీఆర్, వైస్ చైర్మన్ గా ఎంఏయూడీ మంత్రి కేటీఆర్, మెంబర్ కన్వీనర్ గా ఐఏఎస్ అర్వింద్ కుమార్ ఉన్నారు. కేబినెట్ పర్మిషన్ లేకుండానే వైస్ చైర్మన్ గా నిర్ణయం తీసుకొనే అధికారం తనకు ఉందని కేటీఆర్ చెబుతున్నారు. అందుక సంబంధించి తన దగ్గర ఉన్న ఆధారాలను కేటీఆర్ ఏసీబీకి ఇవ్వాల్సి ఉంటుంది. అన్ని కరెక్టుగా ఉన్నాయని తేలితే కేసు కొట్టి వేయాల్సి ఉంటుంది.

# ఆయన మౌనం.. పేదవాడి గొంతు...

**ఆయన మాట అవునంటే అవును.. కాదంటే కాదు.. సమాచార హక్కు చట్ట రూపశిల్పి గా పేరు ప్రఖ్యాతి పొందారు. పనికి ఆహార పథకం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. సగటు కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతిని తెలుసుకొని దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదిల పనిచేసి ఎన్నో ఆర్థిక సంఘసంస్కర్తల పేరు ప్రఖ్యాతలు పొందుకున్నారు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్... మాజీ ప్రధానిగా ఆయన చెరగని స్థానం సంపాదించుకున్న భారతీయ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఆయనను "జయభేరి" స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణ..!**



✍ జయభేరి, హైదరాబాద్ :

ఆ.. మౌనముని ఆలోచనలపర్వం వెనకాల.... ఓ... సముద్రం లోతు ఎంతో తెలియనంత.. ఆలోచనలపర్వం ఓ చరిత్రను సృష్టించింది. చరిత్ర తెలియాలంటే చరిత్ర సృష్టించిన వారిని చదవాల్సిందే..! అనే విధంగా మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక రూపశిల్పిగా పేరు ప్రఖ్యాతలు పొందుకున్నప్పటికీ ఆయన ముక్కుసూటి మనస్తత్వం ఎవ్వరికీ అర్థం కాదు.. కాదు అంటే కాదు, అవును అంటే అవును. అనే ఆయన మనస్తత్వం మౌనమునిల మార్చేసింది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లో కలవకుండా భారత్ వచ్చిన మన్మోహన్ సింగ్ కుటుంబం ఈ దేశ 13వ ప్రధానిగా ఎదిగేంతగా రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్నారు . పాకిస్తాన్లోని పంజాబ్లో 4వ తరగతి వరకు చదువుకున్నారు. తన జీవితం మొత్తం భారతదేశ ప్రజల ఆర్థిక స్థితిగతిని రైతు యొక్క అప్పుల భారాన్ని దించి వేయడానికి ఆయన వేసిన ప్రతి అడుగు ఆర్థిక రంగ పటిష్టతకు పునాదిగా మారింది. ఆయన ప్రతి మాట సగటు మనిషి కడుపు నింపే సదూర ఆలోచనలతో రైతుకు ఖర్చు లేకుండా ఏ విధంగా మనం రైతును ఆదుకోవచ్చో అలాంటి ఆలోచనలకు పదును పెట్టాడు. వ్యవసాయ రంగానికి వ్యయం లేకుండా చూడాలని పోస్టల్ అగ్రికల్చర్ రిఫార్మ్స్ ని కూడా ఏర్పాటు చేశారు. ఆయన వ్యక్తిత్వం ఎత్తుగడల పునాది. రాజనీతిజ్ఞుడిగా ఏ నిర్ణయం తీసుకున్న దానికి ఎంత ఖర్చవుతుంది? దాని విధివిధానాలేమిటి? ఎలా అమలు చేయాలని పటిష్టమైన ఆచరణాత్మకమైన ఆలోచనలకు పదును పెట్టేవారు. మానవ సంపదను ఆర్థిక రంగ పటిష్టతకు ముడిపెట్టి ప్రతి నిర్ణయాన్ని ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వచ్చారు.

**ఆర్థిక రంగ సంస్కరణలతో పాటు మధ్యతరగతి పేద నిరుపేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల బాగు కోసం మౌనమునిల నిశ్చలమైన మనస్సుతో ఆలోచించి ఆ సమయంలో భారత ప్రధానిగా 10 సంవత్సరాలు తాను ప్రజలకు సేవ చేసిన రోజుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాడు.. భారతదేశానికి 13వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన రబ్బరు స్టాంపుగా పేరు వచ్చినప్పటికీ ఆయన ఆలోచన ఆయన మాట ఒక స్టాంపు అన్న విధంగా మారిపోయారు.. అంతెందుకు ప్రస్తుతం భారత ప్రధానిగా మోడీ తీసుకున్న ఓటుకు నోటు మార్పిడి పై కామెంట్ చేస్తూ 50 60 సార్లు ఉత్తరం రాసి మోడీకి దిశ నిర్దేశాన్ని కూడా చేయించారు. ఇక మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు పాలసీ విధానానికి రూపకల్పన చేశారు. పది సంవత్సరాలు ప్రధానిగా ఐదు సంవత్సరాలు ఆర్థిక మంత్రిగా దేశానికి వెన్నెముకల ఉండే ఆర్థిక శాఖను పటిష్టంగా అమలుపరిచి భారతదేశ ఆర్థిక రంగ అభివృద్ధికి కృషి చేశారు. 1981లో పద్మ విభూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించింది.**

**1991 నుంచి 96 వరకు ఆర్థిక మంత్రిగా ఎన్నో సంస్కరణలను చేసిన భారత ఆర్థిక మంత్రిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. 1982 నుంచి 85 వరకు ఆర్బిఐ కి తన ఆలోచనలను సూచనలను ఆర్థికంగా ప్రగతికి ప్రణాళికలను అందించి మంచి పేరును సంపాదించుకున్నారు.**

93, 94లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. 1998 నుంచి 2004 వరకు రాజ్యసభగ ఆయన రాజకీయ అనుభవాన్ని రంగరించి భారత దేశ అభివృద్ధికి తోడ్పాటున అందించారు. 2011లో ఇందిరా గాంధీ శాంతి బహుమతి ఆయనకు సగర్వంగా అందించింది భారత ప్రభుత్వం. మౌనమునిలా ఉంటూనే భారత దేశ ఆర్థిక ప్రగతికి ఎన్నో సంస్కరణలతో అభివృద్ధి పథంలో నడిపాడు మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్... తన మాట తన వ్యక్తిత్వం శాంతి సమాధానంతో కూడుకునేది. తెలంగాణ రాష్ట్ర విభజనలో కూడా నిర్మొహమాటంగా భారత ప్రధానిగా ఉంటూ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు.. ఒకవైపు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తూనే ఇంకోవైపు ఆంధ్ర ప్రదేశ్ కి ప్యాకేజీని కచ్చితంగా ఇవ్వాల్సిందే అంటూ ఆనాడు తన అభిప్రాయాన్ని ముక్కుసూటిగా చెప్పేవారు. భారతదేశ ప్రధానిగా ఇంపోర్ట్, ఎక్స్పోర్ట్ వ్యాపారాలకు దారులు సుగమం చేసి దేశ ఆర్థిక రంగం ప్రజాస్వామ్యంలో గుండె కాయలాంటి ఆర్థిక వ్యవస్థకు పటిష్టమైన భద్రతను కల్పించారు మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్...

> ***2011లో ఇందిరా గాంధీ శాంతి బహుమతి ఆయనకు సగర్వంగా అందించింది భారత ప్రభుత్వం. మౌనమునిలా ఉంటూనే భారత దేశ ఆర్థిక ప్రగతికి ఎన్నో సంస్కరణలతో అభివృద్ధి పథంలో నడిపాడు మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్... తన మాట తన వ్యక్తిత్వం శాంతి సమాధానంతో కూడుకునేది. తెలంగాణ రాష్ట్ర విభజనలో కూడా నిర్మొహమాటంగా భారత ప్రధానిగా ఉంటూ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు.. ఒకవైపు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తూనే ఇంకోవైపు ఆంధ్ర ప్రదేశ్ కి ప్యాకేజీని కచ్చితంగా ఇవ్వాల్సిందే అంటూ ఆనాడు తన అభిప్రాయాన్ని ముక్కుసూటిగా చెప్పేవారు.***



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

**అమెరికా దేశంతో పాటు పౌర అను సహకార ఒప్పందాన్ని కూడా ఆయన ఆనాడే ప్రణాళికలు రచించి దేశ రక్షణకు ఆర్థిక రంగం యొక్క చేయూతను పటిష్టంగా అందించే క్రమంలో నిర్దిష్టమైన ఆలోచనలతో ఆర్థిక శాఖను నడిపించి తన మార్కును చరిత్రపుటల్లో నిలిపిన మహామేధవి మన దేశం మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్...**

**ఈ సందర్భంగా ఆయనకు ఈ దేశం తలవంచి నమస్కరించి అలాంటి ఆర్థికంగా నిపుణులు మళ్లీ పుట్టాలని దేశ ప్రజా సంక్షేమానికి అందించిన వారి సహాయ సహకారాలు ఎవ్వరు ఎప్పటికీ మరిచిపోలేనివి..**

ఆ మౌనం శాశ్వతంగా మూగబోయింది.. సముద్రమంత లోతైన మనస్సు హాయిగా సేద తీరింది... ఇక సెలవు అంటూ మనల్ని విడిచి ఆయన సజీవంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు....

## లోకేష్ చేతికి సైకిల్ హ్యాండిల్

గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ అడ్డాగా మలచుకోగలిగారు. ఓడిపోయిన తర్వాత ఐదేళ్లు లోకేష్ చేసిన కృషితో పాటు సేవలు కూడా ప్రజలను ఆయన వద్దకు చేర్చగలిగాయంటారు. అలాంటి లోకేష్ మొన్నటి ఎన్నికలలో గెలిచిన తర్వాత నేరుగా పాలనలో వేలు పెట్టకపోయినా.. పార్టీ వ్యవహారాలన్నీ తానే అయి చూసుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రికార్డు స్థాయిలో నమోదు కావడానికి కారణం లోకేష్ అని చెప్పాలి.

చంద్రబాబు కంట్లో పడే కంటే ఇప్పుడు లోకేష్ దృష్టిలో పడటం మంచిదన్న అభిప్రాయం ఎక్కువ మంది పసుపు పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. లోకేష్ తన తండ్రి లాగా పాలనపై పెద్దగా ఫోకస్ పెట్టకుండా పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టారు. ప్రజాదర్బార్ పేరుతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించగలవన్నీ పరిష్కరిస్తుండటంతో ఆయనకు జనంలో కూడా క్రేజ్ పెరుగుతుంది. అదే సమయంలో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువనాయకత్వానికి పగ్గాలు అప్పగించడం వెనక కూడా లోకేష్ ప్రమేయం ఉనట్లు చెబుతారు..

రానున్న కాలమంతా ఇక యువతరానిదేనన్న సంకేతాలను బలంగా పంపగలిగారు.ఒకరిద్దరునేతలకు మినహాయింపు ఉన్నప్పటికీ టీడీపీ ఆవిర్భావం నుంచిఉన్ననేతలందరూ దాదాపుగా కనుమరుగయినట్లే కనిపిస్తుంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నసమయంలో నేతల పనితీరునుకూడా బేరీజు వేసుకున్నారు. జిల్లాల్లోనూ ఏ నేత బలంగా ఎదగడానికి ఆయన అంగీకరించడం లేదు. నేత కాదు పార్టీయే ముఖ్యమన్నది లోకేష్ విశ్వసిస్తున్నారు. అందుకే బలమైన నాయకత్వంతో పాటు కొత్త నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావడం మంచిదన్నభావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. మంత్రి వర్గం కూర్పులోనూ లోకేష్ ముద్ర ఉందంటారు. ఇలా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అంతా లోకేష్ తానే అయి నడిపిస్తున్నట్లు పార్టీవర్గాలే అంటున్నాయి. ఇక చంద్రబాబు వద్ద హమారా జమానా అంటూ వెళ్లే నేతలకు మాత్రం ప్రయారిటీ ఉండదన్నది సుస్పష్టంగా తెలుస్తుంది.

## ప్రైవేట్ అంబులెన్స్ దందా..!

✍ జయభేరి, కర్నూలు, డిసెంబర్ 27:

ఏపీలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా దందా నడిపిస్తున్నారు. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోణలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లోని పెద్దాసుపత్రుల కేంద్రంగా ఈ దందా నడుస్తోందిరాష్ట్రంలోని వివిధ పెద్ద ఆసుపత్రులకు చికిత్స కోసం ఎక్కువగా పేదలే వస్తుంటారు. ఇలా వచ్చే రోగులు ఎవరైనా మృతి చెందితే.. ఆ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు చెప్పిందే ధర అవుతోంది. వారు అడిగినంత ఇవ్వకపోతే మరో వాహనంలో కూడా తరలించకుండా చేస్తున్నారు. కొన్నిచోట్ల అడ్డుకొని గొడవలకు దిగుతున్నారు.మహాప్రస్థానాలకు చెందిన అంబులెన్సులు ఉన్నా.. అవి అందుబాటులో లేవని ఆసుపత్రుల సిబ్బందితోనే చెప్పిస్తున్నారు. బాధితులే ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించేలా చేస్తున్నారు. లోపాయికారీ ఒప్పందం చేసుకొని సిబ్బంది కూడా కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అడిగినంత ఇచ్చుకొని మృతదేహాలను స్వస్థలాలకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, గుంటూరు, తిరుపతి సర్వజనాసుపత్రులకు ఎక్కువగా చికిత్స కోసం వస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో రోగులు చనిపోతుంటారు. ఈ ఆసుపత్రుల్లో ఎవరు



చనిపోయినా.. అక్కడ పనిచేసే సిబ్బంది క్షణాల్లో అంబులెన్స్ నిర్వాహకులకు సమాచారం ఇస్తున్నారు. దీంతో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు నేరుగా వార్డులోకి వచ్చి అంబులెన్స్ ధరలు మాట్లాడుకుంటున్నారు.అయితే.. ఆసుపత్రుల్లో మహాప్రస్థానం అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయి. కానీ తక్కువ ఉంటున్నాయి. దీంతో ఆ అంబులెన్స్‌లు బయటకు వెళ్లాయని, ఆరేడు గంటలు వేచి ఉండాలని సిబ్బంది చెబుతున్నారు. ఫలితంగా బాధితులు ప్రైవేటు డ్రైవర్లను ఆశ్రయిస్తున్నారు. అంబులెన్స్ డ్రైవర్లు అడిగినంత ఇచ్చి మృతదేహాలను తరలిస్తున్నారు.కరోనా సమయంలో మొదట్లో ఇలాంటి పరిస్థితులో తలెత్తాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మృతదేహాలు తరలించేందుకు ధరల పట్టికను ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. కొవిడ్ కాలం అవి అమల్లో ఉన్నా.. ఆ తర్వాత మళ్లీ వసూళ్ల దందా స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న దోపిడీపై అధికారులు దృష్టిపెట్టాలని బాధితులు కోరుతున్నారు.

# హోటల్ మేనేజ్ మెంట్ రంగంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుంది



- లియో అకాడమి ఆఫ్ హాస్పటల్ అండ్ హోటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో ముగిసిన ఫుడ్ ఫెస్టివల్

**జయభేరి, డిసెంబర్ 27:**

హోటల్ మేనేజ్మెంట్ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అదేవిధంగా ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలుగు అరోమా డైరెక్టర్ ఆండ్ చెఫ్ శ్రీకాంత్ సూచించారు. మేడ్చల్ జిల్లా తూంకుంటలోని లియో అకాడమీ ఆఫ్ హాస్పిటల్ ఆండ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో రెండు రోజులుగా జరిగిన ఫుడ్ ఫెస్ట్ శుక్రవారంతో మగిసింది. ఈ ఫుడ్ ఫెస్ట్ లో తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల వంటకాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ చెఫ్ లు విద్యార్థులు చేసిన వంటకాలను పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హోటల్ మేనేజ్మెంట్ రంగంలో ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థి దశ నుండే మెరుగైన భవిష్యత్తును ఎంచుకోవాలని సూచించారు. హోటల్ మేనేజ్మెంట్ కోర్సు ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు స్టార్ హోటల్స్, క్రూయిస్ లైనర్స్, ఎయిర్లైన్స్, టూరిజం సెక్టార్లో అనేక ప్రవేశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లియోనియా చెఫ్ రాజ్, కోస్తా క్రూజ్లోన్స్ చెఫ్ యోగేష్, అకాడమీ ప్రిన్సిపల్ సయంతిని, సిబ్బంది, పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## గొప్ప చాంపియన్ ను కోల్పోయాం.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- టీపీసీసీ అధికార ప్రతినిధి, బండారు శ్రీకాంత్ రావు

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 27 :**

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, మేధావిని, ఆర్థికవేత్తను కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 27 :**

విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన సంఘటన గజ్వేల్ మండలం పీడిచేడ్ గ్రామంలో చోటుచేసుకుంది స్థానికుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పిట్ల సుభాష్, తండ్రి యాదయ్య చెందిన పాడి గేదె సాయంత్రం వ్యవసాయ పొలంలో మేతకు వెళ్లగా పక్కనే కుంటలో నీళ్లు తాగుతుండగా బోరు మోటర్ వైర్లు తగిలి విద్యుత్ షాక్ తో చనిపోయింది. పాడి గేదే రైతు తనను ఆదుకోవాలని ప్రభుత్వం తరపున సహాయం అందించాలని కోరారు...

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన నేతలు

- మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు - చైర్మన్

**జయభేరి, డిసెంబర్ 27:**



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం పట్ల మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్ పేట మండలం మరియు మూడుచింతలపల్లి మండలాల వ్యాప్తంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్బిఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించి అన్ని విధాలుగా సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. అదేవిధంగా మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నల్ల గణేష్ గత రాత్రి ప్రమాదవశాత్తు మరణించడం పట్ల ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి జగన్నాథం, దోసకాయల వెంకటేష్, కీసరి నర్సింలు, విరేశ్, తూము వేణుగోపాల్ రావ్, గుర్రం బస్వారెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, లక్ష్మయ్య, వైద్యనాథ్, వంగ భూపాల్ రెడ్డి, తుంకి వెంకటేష్, సింగం, కృష్ణ, కటికేల గోపి, కొమ్ము లక్ష్మణ్, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, బాబురావు, కీసరి భానుచందర్, నర్సింలు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సృష్టికర్తను అవమానపరిచిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- సిఐటియూ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు మానవహారం
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 27 :**




కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నాకు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగం నిర్మత అయిన అంబేద్కర్ పై పార్లమెంట్లో కూర్చొని అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.
భారతీయ జనతా పార్టీ కుట్రలో భాగంగా దేశంలో మన స్మృతిని అమలు చేయాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని అన్నారు. ఆ వ్యాఖ్యలు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖండించకపోవడంతో వారి విధానం వెల్లడవుతుందని అన్నారు. భారత ప్రజలు ఇప్పటికైనా గమనించి బిజెపి అసలు రూపం తెలుసుకోవాలని మన ధర్మ శాస్త్రం ద్వారా దేశాన్ని పాలించాలని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను తొలగించాలని కుట్రలు చేస్తున్నారని దేశంలో ఇప్పటికే ప్రైవేటీకరణ ద్వారా అనేక హక్కులను ప్రజలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, వేణుగోపాల్ రంగారెడ్డి, నర్సింలు చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు, ప్రవీణ్, యాదగిరి, మనోజ్ కుమార్, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ లో హోల్ ఆపరేషన్ విజయవంతం

- శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ హాస్పిటల్ కి, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన జనసేన వీర మహిళ దాసరి వెంకట జయలక్ష్మి

**జయభేరి, పరవాడ:**





పరవాడ మండలం లంకెలపాలెం గ్రామానికి చెందిన గోడ్డిపేటలో నివాసముంటున్న నెల్లి రాంబాబు, సుమంగళి కుమారుడు హర్షిత్ 7నెలల బాబుకి హార్ట్ లో హోల్ ఉందని డాక్టర్ల రిపోర్ట్స్ లో తెలియడంతో ఆపరేషన్ చేయడానికి రూ.20 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులకు హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం సాయంగా దాతలు ఎవరికీ తోచిన సాయం వాళ్లు ఆర్థిక సహాయం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రిపాలెం గ్రామానికి కి చెందిన జనసేన నాయకురాలు దాసరి వెంకట జయలక్ష్మి సహాయంతో తిరుపతి దేవస్థానానికి చెందిన శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ హాస్పిటల్ కి డిసెంబర్ 2వ తేదిన తీసుకొని వెళ్ళి అడ్మిట్ చేశారు. బాబుకి ఆపరేషన్ రెండు రోజుల తర్వాత ఆపరేషన్ చేద్దాం అన్నారు. డాక్టర్స్ డిసెంబర్ 3,4వ తేదీలలో అన్ని టెస్ట్ లు చేసి అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు. శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ హాస్పిటల్ డాక్టర్లు బాబుకి 8 గంటల చికిత్స అనంతరం విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. ఇప్పుడు బాబు కూడా ఆరోగ్యంగా ఉన్నారని డిసెంబర్ 15వ తేదీన డిశ్చార్జ్ కూడా చేశారని డిసెంబర్ 27వ తేదీన బాబుకి కుట్లు కూడా తీశారని అదే రోజు వైజాగ్ కూడా వస్తున్నారని ఆమె తెలిపారు. బాబు తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవని తెలిపారు. శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు జనసేన వీర మహిళ దాసరి వెంకట జయలక్ష్మి, బాలుడు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కావున చిన్న పిల్లల ఎవరికైనా హార్ట్లో హోల్ ఉందని తెలిస్తే తిరుపతి దేవస్థానం కి చెందిన శ్రీ పద్మావతి చిల్డ్రన్ హాట్ హాస్పిటల్ కి తీసుకు వెళ్ళమని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- ఆలింపూర్ మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్

**జయభేరి, బచ్చన్నపేట, డిసెంబర్ 27 :**

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడం దేశానికి తీరని లోటు అని అన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్ధవంతంగా పని చేసిన నాయకుడు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ తెలంగాణ ఏర్పాటులో కూడా సహాయపడ్డ విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రజక రిజిస్ట్రేషన్ సమితికి రజకులు కనబడడం లేదా..?



**జయభేరి, బచ్చన్నపేట, డిసెంబర్ 27 :**

రజక రిజిస్ట్రేషన్ సమితికి రజకులు కనబడడం లేదా అని బచ్చన్నపేట రజక సంఘం నాయకులు పెలిమిల్లి వెంకటయ్య అధ్యక్షులు, పోచంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి దేవరకొండ రమేష్ రజక రిజిస్ట్రేషన్ సమితిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇయ్యకుండా ఈ కమిటీ వేశారు. ఎందుకో ఎవరికీ అర్థం కావట్లేదు, స్థానికంగా ఉన్న వాళ్లకి గాని వివిధ గ్రామాల వళ్ళకి గాని ఎవరికి ఇలాంటి సమాచారం ఇయ్యకుండా కమిటీ ఎందుకు చేశారు. ఎవరి లాభాల గురించి వేసుకున్నారో ఎవరికి అర్థం కావట్లేదు అని అన్నారు .దయచేసి జిల్లా అధ్యక్షులు గాని జిల్లా ఉపాధ్యక్షులు గాని ఈ జిల్లా అధ్యక్షులు ఎవరు ఎన్నుకున్నారో జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎవరు ఎన్నుకున్నారో మరి వాళ్ళకి పదవులు ఎవరు ఇచ్చారో మాకు కూడా ఎలాంటి సమాచారం లేదు. వాళ్ళు వచ్చారు మీటింగ్ అని చెప్పారు డైరెక్ట్ గా వచ్చి మండల కమిటీ ఎన్నిక వాళ్లకు గ్రామాల రజక నాయకుల అవసరం లేదా అని అన్నారు. ఈ మండల కమిటీకి వివిధ గ్రామాల్లో ఉన్న వాళ్ళకి ఎటువంటి సంబంధం లేదు. ఇలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా చేశారు కాబట్టి దీనిని ఖండిస్తున్నాం అని ఈ నూతన కమిటీ ఎన్నిక విషయంలో రాష్ట్ర కమిటీ నాయకులు సమాధానం ఇవ్వాలని వారు అన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్సీపీ పోరుబాట



**జయభేరి, పరవాడ:**

మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంపును నిరసన తెలుపుతూ రాంపురం గ్రామం నుండి సీనియర్ నాయకులు , కార్యకర్తలు తో కలిసి బైక్ ర్యాలీ గా దొగ్గవానిపాలెం లో గల ఏపిఈపిడిసిఎల్ ఏడి కార్యాలయం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొకం రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంపును కూటమి ప్రభుత్వం తక్షణమే ఉపసహరించుకోవాలి, ఎస్సీ ఎస్టీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలి తక్షణమే గృహ విన్యుగదరుల పై మోపిన 15,485.36 కోట్లు చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి, సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న గొంతులను అణిచివేయాల్ని అక్రమ అరెస్టు లు, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా మోస పూరిత మాటలతో విజయం సాధించి ప్రజలును నయవంచన చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ఈ ప్రభుత్వంని నిలదిస్తుంది అని అన్నారు.

## ముత్యాలమ్మపాలెంలో ఎన్టీపీసీ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం



**జయభేరి, పరవాడ :**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెంలో ఎన్టీపీసీ వారు సామజిక బాధ్యతలో భాగంగా గ్రామ మండల ప్రజా పరిషతే పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పంచాయతి గ్రామస్థులు నుంచి విశేష స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 350 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించారు వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు అలాగే అవసరం అయ్యిన వారికి రక్త పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, ఎన్టీపీసీ ఉన్నాధికారులు సమీర్ శర్మ, ప్రకాష్ రావు, శివ ప్రతాప్ సింగ్, పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మి, గ్రామ నాయుకులు, ప్రజలు పాల్గొన్నారు.



## దేశానికి తీరని లోటు మన్మోహన్ సింగ్ మరణం

■ పేదరికాన్ని నిర్మూలించిన ఏకైక వ్యక్తి మన్మోహన్ సింగ్

**జయభేరి, వర్గల్, డిసెంబర్ 27 :**

భారతదేశ 14 వ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ కొనసాగి 10 సంవత్సరాల పదవీకాలంలో గ్రామీణాభివృద్ధి, విద్య,వైద్యం వంటి అనేక కొత్త పథకాలను అమలు చేశారని వర్గల్ కాంగ్రెస్ మండల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బైరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, వెంకటేష్, కిషన్ గౌడ్, రామచంద్రం, వహీద్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవం



**జయభేరి, సిద్దిపేట, డిసెంబర్ 27 :**

భూర్గోజు భాలబ్రహ్మము మాజీ సర్పంచ్ రాష్ట్ర స్థాయిలో విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర జయపాల్ రెడ్డి మరియు బిజెపి మెదక్ పార్లమెంటు కో కన్వీనర్,అడ్వకేట్ నలగామ శ్రీనివాస్ లు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ కృషికి తోడ్పడాలని వారు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే గ్రామ రెవిన్యూ సదస్సులు

■ కలపాక రెవిన్యూ సదస్సులో ఎమ్ఆర్వో అంబేద్కర్



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం కలపాక రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. రెవిన్యూ సదస్సు ద్వారా రైతులు తమ యొక్క భూ సమస్యలు పరిస్కారానికి ఒక గొప్ప అవకాశం అని ఎమ్ఆర్వో అంబేద్కర్ తెలియజేసారు. గ్రామంలో రైతులు తమ భూ సమస్యలు పై ఆర్జీలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధికార పార్టీ మండల ఇచ్ఛార్జ్ పంచకర్ల ప్రసాద్ ,విశాఖ రూరల్ జిల్లా జన సేన పార్టీ కార్యదర్శి బిగిడి రామ గోవిందరావు, ముఖ్య కూటమి నాయకులు, గ్రామ నాయుకులు,మండల డిప్యూటీ తాసిల్దార్ సురేష్, సబ్ రిజిస్ట్రార్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చెయ్యండి

■ టీడీపీ విశాఖ జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో టీడీపీ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగవంతం చెయ్యాలని గ్రామ గ్రామనా నాయుకులు,కార్యకర్తలు ప్రత్యక సమయం కేటాయించి ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని శుక్రవారం మండల టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ ముఖ్య నాయుకులుతో నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్,పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైల జగన్నాధరావు,మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా,తానం సర్పంచ్ కన్నూరు దేవి వెంకట రమణ, మాజీ సర్పంచ్ గొర్లి కనకారావు,ఇందల కొండల రావు, ఓమ్మి వెంకటరావు,సూరాడ బంగారురాజు (ఎంపిటిసి), పైలా రామ చంద్ర రావు, చుక్కా వెంకటరావు వివిధ గ్రామాల టీడీపీ నాయుకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్

■ ఎమ్మెల్యే రేవూరి

**జయభేరి, పరకాల, డిసెంబర్ 27:**



దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు సంగెం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.
యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని, దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు.


# గ్రామీణ ఉపాధి హామీ

■ నిధులు దుర్వినియోగం ఫిర్యాదుపై ఎంపీడీఓ విచారణ

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మరియు పంచాయతీ నిధులు మేచింగ్ గ్రాంట్లో మంజూరు అయ్యిన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి సొంత లేవుట్లకు సిమెంట్ రోడ్డులను వెయ్యించుకొన్నారు అని ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనకాపల్లి జిల్లా కలెక్టర్కి గ్రామస్థులు పిర్యాదు చెయ్యడంతో ఆ విచారణలో భాగంగా శుక్రవారం పరవాడ ఎంపీడీఓ శ్యామ్సుందర్, ఈవోఆర్డీ ధర్మారావు ,ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీ సెక్రటరీ రజిని ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీ సచివాలయంలో ఫిర్యాదుదారులుతో ఫిర్యాదు పై విచారణ చేపట్టారు.
ఫిర్యాదుకి సంబంధించిన వివరాలు మరియు ఆధారాలను అడిగి తెలిసికొన్నారు.వాటికి సంబందించిన అన్ని ఆధారాలను అధికారులకు చూపించడం జరిగిందని దీనిపై పూర్తిగా సమగ్ర విచారణ చేసి నిధులు దుర్వినియోగం జరిగాయాని నిరుపున అయ్యితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం జరిగింది అని జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు తెలిపారు.
ఈ యొక్క విచారణలో బొంది దుర్గారావు ,సిహెచ్ ముత్యాలు, సూరాడ మహేష్,ఎస్ అమ్మోరయ్య,టి రాజు, మహీంద్రా జనసైనికులు మరియు బీజేపీ నాయకులు వాసుపల్లి సోము శేఖర్ , మూస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే 2025 బడ్జెట్‌లో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం

## కేంద్రం సన్నాహాలు..!

**జయభేరి, న్యూఢిల్లీ:**

బడ్జెట్ 2025.. మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. 2025 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఇది లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వారి టేక్ హోమ్ ఆదాయం పెరుగుతుంది. దీంతో వారికి ఎంతో ఉపశమనం కలిగించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం నుంచి పెద్ద ఊరట లభించనుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వార్షిక ఆదాయం పై 15 లక్షల వరకు పన్ను బాధ్యతను తగ్గించవచ్చని నివేదికలు ఉన్నాయి.1 ఫిబ్రవరి 2025న సమర్పించేరాబోయే బడ్జెట్‌లో దీనిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు. మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ ప్రతిపాదన లక్ష్యం.
2020 పన్ను విధానంలో వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 15 లక్షల వరకు 520 శాతం మధ్య పన్ను విధిస్తున్నారు. అయితే దీని కంటే ఎక్కువ సంపాదించే వ్యక్తులపై 30 శాతం పన్ను విధిస్తారు. కొత్త పన్ను విధానం ప్రకారం 3 లక్షల వరకు ఆదాయంపై 0 శాతం పన్ను విధిస్తున్నారు. 37 లక్షల ఆదాయంపై 5 శాతం పన్ను. 710 లక్షల ఆదాయంపై 10 శాతం పన్ను. 1012 లక్షల ఆదాయంపై 15 శాతం పన్ను. 1215 లక్షల ఆదాయంపై 20 శాతం పన్ను. 15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం 30 శాతం పన్ను విధిస్తున్నారు. నివేదిక ప్రకారం, జూలైసెప్టెంబర్ 2024లో భారతదేశ జిడిపి వృద్ధి ఏడు త్రైమాసికాల్లో అత్యంత బలహీనంగా ఉంది. అదే సమయంలో ఆహార ద్రవ్యోల్బణం పట్టణ గృహాల ఆదాయంపై ఒత్తిడిని పెంచింది. వాహనాలు, గృహోపకరణాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల డిమాండ్‌ను ప్రభావితం చేస్తుంది. అయితే ఆదాయపు పన్ను రేట్లలో ప్రభుత్వం ఎలాంటి కోత పెట్టనుందనేది ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో చర్చనీయాంశమైంది. ఆదాయపు పన్ను రేట్ల కోత వల్ల ఖజానాకు ఎంత నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు? ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా, ప్రజలు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారు. ఇది పాత పన్ను విధానం కంటే సులభం.

**మధ్యతరగతి వారికి ఉపశమనం...**

నివేదిక ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధిక జీవన వ్యయం, జీతాలు నామమాత్రంగా పెరగడం వల్ల తరచుగా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఆదాయపు పన్నును తగ్గించడం ద్వారా వారి చేతికి ఎక్కువ డబ్బు వస్తుందని, దీంతో వారికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. ఇది వ్యక్తిగత ఖర్చులను మెరుగుపరచడమే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వార్షిక ఆదాయం రూ. 15 లక్షల వరకు ఉన్న వ్యక్తులకు ఈ మార్పు ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా...

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి

■ ఏఎంసి చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్

**జయభేరి, పరకాల, డిసెంబర్ 27:**



మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1991 లో పీవీ నర్సింహారావు ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంట్ లో కీలక పాత్ర వహించినారు, 2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ, సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్యలతో దేశాన్ని ముందుకు నడిపించిన దీశాలి అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతు దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేశారు.
కార్యక్రమంలో కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని, పరకాల లక్కం శంకర్, మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ఇనుగాల రమేష్, మహిళా అధ్యక్షులు పసుల విజయ, బొమ్మకంటి చంద్రమౌళి, కొత్తపెల్లి రవి, గూడెల్లి సదన్న, మంద నాగరాజు, చందుపట్ల రాఘవ రెడ్డి, దుబాసి వెంకట స్వామి, పాడి ప్రతాప్ రెడ్డి, బొచ్చు మోహన్, అలీ, దావు పరమేశ్వర్, ఉడుత సంపత్, యూత్ కాంగ్రెస్ మంద శ్యామ్, అల్లం శ్రీరామ్, దొమ్మటి నాని, మచ్చ సుమన్, బాసాని సుమన్, లక్కం వసంత, దాట్ల కోమల, కొడపాక ఐలయ్య, మంద వెంకటేష్ ,పసుల భద్రయ్య, నాగుర్ల శ్రీనివాస్, సోషల్ మీడియా గడ్డం శివకుమార్, చాద రవీందర్ రెడ్డి, బొచ్చు కుమార్, జూపాక కిషన్, రాజేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కి సంతాపం

■ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 27:**



హనుమకొండలోని కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పాల్గొని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు. అనంతరం కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి సరికొత్త దిశ, దశ చూపిన ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు చీరస్మరణీయమైనవని కొనియాడారు. ప్రపంచంలోని గొప్ప ఛాంపియన్స్ లో మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. యూఎస్ ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని, భారత్ వేగంగా అభివృద్ధి చెందాటానికి ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రజలకు ఎల్లవేళలా గుర్తుండిపోతాయని, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్ వంటి అనేక ముఖ్యమైన పదవులను ఆయన నిర్వహించారని ముఖ్యంగా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఎన్నో దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను నెరవేర్చింది మన్మోహన్ గారేనని, నాడు ప్రధానిగా ఉన్న ఆయన ఎంతో రాజనీతితో వ్యవహరించి విభజనకు అనుకూల, అననుకూల నేతలతో ఎన్నో చర్చలు చేసి సామరస్యంగా విభజన చేయడానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రూ. 15 లక్షలు మద్యం పట్టివేత

■ డ్యూటీ ఫ్రీ మద్యం ముసుగులో లిక్కర్ వ్యాపారం.
■ పట్టుబడ్డ కానిస్టేబుల్ హోంగార్డ్.
■ మూడు కార్ల స్వాధీనం..
■ అయిదుగురుపై కేసు నమోదు

**జయభేరి, శంషాబాద్ :**

శంషాబాద్ ఎయిర్పోర్టులో పనిచేస్తున్న కానిస్టేబుల్ హోంగార్డులు కలిసి డ్యూటీ పై లిక్కర్ను ఎక్సైజ్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి.. నూతన సంవత్సరం వేడుకల కోసం భారీగా కొనుగోలు చేసిన రూ. 15 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ లో భాగంగా విధులు నిర్వహించినటువంటి ఈ కానిస్టేబుల్, హోంగార్డు మరి కొంతమంది కలిసి ఎయిర్పోర్టులో ఉండే డ్యూటీ ఫ్రీ లిక్కర్ దుకాణాల నుంచి మద్యాన్ని పలువురు ప్యాసింజర్ల పేరుతో కొనుగోలు డ్యూటీ ఫ్రీ మద్యం బాటిలను అమ్మకాలు చేపడుతూ లాభాలను ఆర్జిస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టినటువంటి ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు డ్యూటీ ఫ్రీ మద్యం అమ్మకాలు జరుపుతుండగా మూడు కార్లను, వాటిలో లభించిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 15 లక్షలు ఉంటుందని శంషాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణప్రియ తెలిపారు.


## కొరడాతో కొట్టుకున్న అన్నామలై



**జయభేరి, చెన్నై :**

అన్నా యూనివర్సిటీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవట్లేదని నిరసనగా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కొరడాతో కొట్టుకున్నారు. డీఎంకేను గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనంటూ అన్నామలై గురువారం శపథం చేసిన విషయం తెలిసిందే..

# తెలుగు రాష్ట్రాలపై సింగ్ ముద్ర



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**

మన్మోహన్ సింగ్‌కు తెలుగు రాష్ట్రాలతో విడదీయ లేని అనుబంధం ఉంది. ప్రధానిగా పేదలకు ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్. పేదలు పస్తులు ఉండొద్దన్న ఉద్దేశంతో పనికి ఆహార పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఆ పథకాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభించారు. అనంతపురంలో ఉపాధి హామీ పథకాన్ని లాంచ్ చేశారు మన్మోహన్ సింగ్. ఈ పథకం యూపీఏ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టింది. అలాగే పేదల కడుపు నింపింది.మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కాంగ్రెస్ ఏపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారని.. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీనామా చేస్తామన్నా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదన్నారు హస్తంపార్టీ నేతలు. పార్లమెంట్‌లో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు మన్మోహన్ సింగ్. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే .కాంగ్రెస్ అధికారం కోల్పోయాక విభజన సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు మన్మోహన్ సింగ్. విభజన హామీలన్నీ కేంద్రం నెరవేర్చాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనన్నారు మన్మోహన్ సింగ్. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే తప్పకుండా ప్రత్యేక హోదా ఇచ్చేవాళ్లమన్నారు.మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు ప్రకటించారు తెలంగాణ సీఎం. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ కృషి ఎప్పటికీ మరవలేమన్నారు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

### ప్రముఖుల సంతాపం

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో దేశ ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు.

### ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజ్ఞానం, వినయం, నిబద్ధతకు మన్మోహన్ సింగ్ ప్రతీకని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చిన సంస్కరణల నుంచి ప్రధాన మంత్రిగా దేశానికి వెలకట్టలేని సేవలందించారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

### ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం

మన్మోహన్ మృతిపట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల ఆద్యులలో ఆయన ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన మరణం తీరని లోటని అన్నారు.భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రఏర్పాటు జరగడం చారిత్రక సందర్భంగా కేసీఆర్ అన్నారు. కేసీఆర్ సంతాపం ప్రకటించారు.

### ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పట్ల మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. పదేళ్లపాటు దేశ ప్రధానిగా గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో దేశ పురోభివృద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్‌గా.. ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అసమాన సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినా.. ప్రతి చోటా తనదైన ముద్ర కనబర్చారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# యూత్ నాయకుడిని పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి

**జయభేరి, పరకాల, డిసెంబర్ 27:**

సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు కాట్రపల్లి గ్రామానికి చెందిన చింతిరెడ్డి భరత్ రెడ్డి తండ్రి మాధవరెడ్డి కొద్దిరోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. పరామర్శించిన వారిలో ధర్మా రెడ్డి తో పాటుగా జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం టీటీడీ ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంజారా సినీ హీరో కోర్ర చందు నాయక్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చితపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... దేవరకొండ నియోజకవర్గం మారుమూల ప్రాంతంలో ఉన్నటువంటి ఒక గిరిజన నాయకుడు సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అన్ని వర్గాలకు సేవ చేస్తూ సంఘానికి సమాజానికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ ఉన్నత శిఖరాలను అది లోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణ చారి,లావుడి భాష నాయక్,మాకం చంద్ర మౌళి (సిఎం), తూటపల్లి శ్రీను, లింగాల ఆంజనేయులు, కొర్ర సుమన్, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దెలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




**జయభేరి, దేవరకొండ :**

ప్రతి ఒక్కరు మద్దెలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మద్దెలమ్మ దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యాదవ సంఘము నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మృతి చెందిన గోవింద్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- బద్దెల గోవింద్ మృతి బాధాకరం



**జయభేరి, నేరడుగొమ్ము :**

నేరేడు గోమ్ము మండలం కాచారాజుపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన బద్దెల గోవింద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కరెంటు షాక్ తో మృతి చెందిన గోవింద్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి దేహానికి నివాళులర్పించారు. అనంతరం గోవింద్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవింద్ మృతి బాధాకరం అని ఆయన అన్నారు.గోవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గోవింద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వాడిత్య బాలు,రమావత్ తులిసిరామ్ నాయక్, వాడిత్య లాలు, తదితరులు ఉన్నారు.



# తండ్రి బాకీ కోసం కూతురు ఆత్మహత్య

**జయభేరి, మేడ్చల్:**

తండ్రి తీసుకున్న డబ్బులకు పోలీసులు తనను వేధిస్తున్నారని పీహెచ్డీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తండ్రితో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండకపోయినా.. డబ్బుల కోసం తననే వేధిస్తున్నారని దీప్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నాచారం సరస్వతి నగర్ కాలనీలో జరిగింది. చెందిన పులివర్తి సంగీత్ రావు కుమార్తె దీప్తి (29) ఐఐసీటీలో పీహెచ్డీ చేస్తోంది. వీరి ఇంటి ఎదురుగా ఉండే కానిస్టేబుల్ అనిల్.. తన భార్యకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని సంగీత్ రావు 2022లో రూ.15 లక్షలు తీసుకొని మోసం చేశాడని నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదయింది. దీంతో అనిల్ కి రూ.8 లక్షలు తిరిగి ఇచ్చినట్లు దీప్తి కుటుంబ సభ్యులు తెలిపినప్పటికీ డబ్బుల కోసం తన కూతురు దీప్తిని పోలీస్ స్టేషన్కు పిలిపించి తప్పుడు కేసులు పెట్టారని సంగీత్ రావు ఆరోనించాడు. కేసు విత్ డ్రా చేసుకోవాలంటే రూ.35 లక్షలివ్వాలని అనిల్ మామ సోమయ్య, భార్య అనిత, అనిత సోదరుడు సైదులు దీప్తిని డిమాండ్ చేసారు. ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అయినా ఆమె ఎంత చెప్పినా వినకుండా కేసులు పెట్టి పలుమార్లు పోలీస్ స్టేషన్కు పిలిచి బెదిరించాడు అనిల్. దీంతో మనోవేదనకు గురై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది దీప్తి. తాను ఇంత కఠిన నిర్ణయం తీసుకోవటానికి పోలీసులు వేధింపులే కారణమని ఆరోపిస్తూ మొబైల్లో వీడియో రికార్డ్ చేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

# వరంగల్ జిల్లాలో పులి భయం

**జయభేరి, వరంగల్:**

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో పులి సంచారం కలకలం రేపింది. స్థానికులు పులి అడుగులను గుర్తించారు. దాంతో గ్రామస్థులు భయాందోళనలో వున్నారు. అటవీశాఖ అధికారులకి సమాచారం ఇచ్చారు గ్రామస్తులు. గ్రామస్తులు చూసింది పెద్దపులి అడుగులా హైనా న అనేది తేలాల్సి ఉంది.

# అఖిల భారత యాదవ మహాసభ మీటింగ్ ను జయ ప్రదం చేయండి

**జయభేరి, చందంపేట :**



చందంపేట నెరడుగొమ్ము మండలాల యాదవ సంఘం ముఖ్య నాయకులతో స్థానిక దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు సమావేశమైన అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ మాట్లాడుతూ.. యాదవులంతా ఐక్యమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికంగా ఇతర విషయాలలో ముందంజలో ఉండాలని తెలియచేసినారు.

ఈ రెండు మండలాలకు సంబంధించిన యాదవ సంఘం మీటింగ్ 29.12.2024. ఆదివారం ఉదయం 10 గంటలకు దేవరకొండ పట్టణములో లోని వైష్ణవి పంక్షన్ హాల్ లో మీటింగ్ జరుగుతుందని, ఈ సమావేశంలో రెండు మండలాల నూతన కమిటీలుఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గం నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశము చందంపేట మండల యాదవ సంఘం అధ్యక్షులు శవ్వ నారాయణ యాదవ్ సభాధ్యక్షునా ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చందంపేట మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్, చింతపల్లి మాజీ జెపీటీసీ జంగిటి నర్సింహా యాదవ్,సింగిల్ విండో చైర్మన్ కొంర్ర శ్రీశైలం యాదవ్ , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT, జిల్లా నాయకులు గుణేమోని వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య , మాజీ సర్పంచ్ లు. గ్రామ శాఖ అధ్యక్షులు. సొసైటీ చైర్మన్స్.యాదవ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి అంటే ఇదేనా..!

- అబద్దాల హామీతో గద్దెనెక్కిన కూటమి
- ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి
- లాంతర్లు.. నెత్తిన విద్యుత్ బలుపులు పెట్టుకుని వినూత్న నిరసన
- పెంచిన విద్యుత్ చార్జీలపై "దక్షిణ వైఎస్ఆర్సిపి" పోరుబాట

**జయభేరి, విశాఖపట్నం :**

ఇచ్చిన ఉచిత హామీలు గాలికి వదిలి.. ప్రజల నెత్తిన వేల కోట్ల భారం మోపడమేనా సంపద సృష్టి అంటే అని చంద్రబాబుపై దక్షిణ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం పలు నియోజకవర్గాలలో చేపడుతున్న విద్యుత్తుపై పోరుబాటలో భాగంగా దక్షిణ నియోజకవర్గంలోని జగదాంబ జంక్షన్ నుండి ఈపీడీసీఎల్ విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి వాసుపల్లి గణేష్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిని చింతిస్తూ అంజలి ఘటించారు. అనంతరం పోరుబాటలో భాగంగా దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి లాంతర్లు పట్టుకుని నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు అబద్దాల హామీలతో సామాన్య బతుకులు మళ్ళీ చీకటిలోకి నెట్టబడ్డాయన్నారు. భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎన్నికలలో గెలిచేందుకు ఎన్నో ఉచిత హామీలు చేశారని, వాటిని అమలు చేయడంలో విఫలం అవ్వడమే కాకుండా ప్రజలపై అనేక రకాల పన్నులభారం మోపరని, అలాగే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని వాసుపల్లి ధ్వజమెత్తారు. గృహ వినియోగదారులపై 15,485.36 కోట్ల చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు కొనసాగించాలన్నారు. అవసరమైతే చార్జీలు తగ్గిస్తామని బూటకపు మాటలు చెప్పిన బాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. విద్యుత్తు చార్జీల పెంపుకు వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టిన రైతులపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. ఆరు నెలలు తిరగకుండానే జనం జేబులకు చిల్లులు పడేలా కరెంటు చాట్ చేయల వాత పెట్టాడని దుయ్యబట్టారు. నవంబర్లో రూ.6072.86 కోట్లు, డిసెంబర్లో రూ.9412.50 కోట్లు కలిసి మొత్తంగా రూ.15,485.36 కోట్లు ప్రజలపై భారం మోపారని వాసుపల్లి అన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కి ప్రజలకు చుక్కలు చూపిస్తున్న చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారన్నారు. ప్రజలకు పథకాలు ఇవ్వకుండా తిరిగి వారి నుండే వసూళ్లు చేయడం హేయమైన చర్య అన్నారు. డిస్కంలను అప్పుల్లోకి నెట్టిన చరిత్ర చంద్రబాబుదన్నారు. 2014 నాటికి రూ. 29 వేల కోట్లు అప్పులు బకాయిలు ఉంటే 2019 చంద్రబాబు దిగే నాటికి అభి 86 వేల కోట్లు చేరాయి అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను ముంచడానికి కొత్త కొత్త పద్ధతులు చంద్రబాబు కనిపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని ప్రజలకు జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు తిరిగి అందేలా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించేంతవరకు వైయస్సార్ పార్టీ తరపున పోరాటం ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్, మూగి శ్రీను, కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ & కోడిగుడ్ల శ్రీధర్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, బిపిన్ జైన్ కో ఆప్షన్ నెంబర్ సలీం, వార్డ్ ప్రెసిడెంట్లు: నీలపు సర్వేశ్వర్ రెడ్డి, పీతల వాసు, దశమంతుల మాణిక్యాలరావు & చిన్ని, బాపు ఆనంద్, ముత్తాబత్తుల రమేష్, కనకరెడ్డి, మసిపోగురాజు, నొల్లు పోతుస్వామి, మైకల్ రాజు, బీశెట్టి ప్రసాద్,సౌత్ ముస్లిం ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్,మాజీ డైరెక్టర్లు సకల భక్తుల ప్రసాద్, సనపల రవీందర భరత్, డేవిడ్ రాజు, అమ్మాజీ, కనకల ఈశ్వర్, బడుకుంది నాగమణి, అనురాధ, పాల శ్రీహరిరెడ్డి, గుడి చైర్మన్లు లండ రమణ, లింగం శ్రీను, వడ్డాది దిలీప్, ఆనంద, మల్లిబాబు,దశమంతుల రామలక్ష్మి,అభిరెడ్డి అది విష్ణు, బోర శ్రీనివాస రెడ్డి, పాత్రపల్లి రాము, వాసర్ల సుబ్రహ్మణ్యం (బుజ్జి), కోన శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# రేసు నుంచి తప్పుకుందనుకుంటున్నారా..?

చదువుకోవాలని కదా అని చిన్న గ్యాప్ ఇచ్చా..! ఎంబిబిఎస్ ఎగ్జామ్స్ కోసం కొన్నాళ్లు సినిమాలను తీసి పక్కనబెట్టా..! అంత మాత్రానికే రేసులో లేననుకున్నారా.. సీన్ అయిపోయిందనుకున్నారా..? అదే ఊపు.. అదే జోరు..! రేసు మొదలుపెడితే నన్నందుకోలేరు అంటున్నారు శ్రీలీల. మరి ఈమె కాన్ఫిడెన్స్‌కు కారణమేంటో తెలుసుకుందాం. ఏడాది మొదట్లో మహేష్ బాబుతో కలిసి కుర్చీ మడతబెట్టడం.. చివర్లో బన్నీతో కలిసి కిస్ కిసిక్ అంటూ స్టెప్పులేయడం మినహాయిస్తే 2024 శ్రీలీలకు పెద్దగా తీసుకొచ్చిందేమీ లేదు. సినిమాలను కాస్త పక్కనబెట్టి.. చదువులపై ఫోకస్ చేసారు ఈ భామ. ఎంబిబిఎస్ ఎగ్జామ్స్ కోసం ఈ ఏడాది చాలా తక్కువ సినిమాలు సైన్ చేసారు శ్రీలీల. శ్రీలీల జోరు తగ్గేసరికి.. ఈమె రేసు నుంచి తప్పుకుందనే అనుకున్నారంతా. కానీ చిన్న గ్యాప్ ఇచ్చారని ఇప్పుడు అర్థమవుతుంది. ఎందుకంటే 2024 బాకీ మొత్తం 2025లో తీర్చుకోబోతున్నారు. ఒకటి రెండూ కాదు.. ఏకంగా ఆరు సినిమాలతో రాబోతున్నారు. అందులో ముందుగా నితిన్ రాబిన్ హుడ్ విడుదల కానుంది. క్రిస్మస్ నుంచి 2025కి వాయిదా పడింది ఈ చిత్రం. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, రవితేజ మాస్ జాతరతో పాటు నాగ చైతన్య , కార్తిక్ దండు సినిమాలోనూ శ్రీలీలనే హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇక తమిళంలో శివకార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న సినిమాలో ఈ భామే నటిస్తున్నారు. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. గ్యాప్ లేకుండా సినిమాలకు సైన్ చేస్తున్నారు శ్రీలీల.





# ఇదెక్కడి లవ్‌స్టోరీ..

31 ఏళ్ల బాలీవుడ్ హీరోయిన్ 70 ఏళ్ల సీనియర్ నటుడితో ప్రేమలో పడింది. అతడితో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ ప్రేమకు వయసు పరిమితులు లేవు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇంకేముంది ఈ నటి ప్రేమాయణం తెలిసి షాకవుతున్నారు నెటిజన్స్. డబ్బు ఉంటే ప్రేమకు వయసు,లిమిట్స్ ఉండవంటూ ట్రోల్ చేస్తున్నారు. ఆ ఫోటోను షేర్ చేస్తూ "ప్రేమకు వయసు, పరిమితులు లేవు" అంటూ రాసుకొచ్చింది. ఈ ఫోటోను తన ఇన్ స్టాలో షేర్ చేయడంలో ట్రోల్ చేస్తున్నారు నెటిజన్స్. డబ్బు ముఖ్యం అంటూ ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. మీరిద్దరూ ప్రేమలో ఉన్నారా అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశారు. మీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారా.. ? డబ్బు ఉంటే వయసు, పరిమితి లేదు అంటూ ట్రోల్ చేస్తున్నారు. అయితే మరోవైపు శివంగి పోస్ట్ కేవలం పబ్లిసిటీ స్టంట్ అంటున్నారు. నిజానికి వీరిద్దరి కాంబోలో ఓ సినిమా రాబోతుందని.. ఈ క్రమంలోనే షూటింగ్ సెట్ లో సరదాగా ఉన్న ఫోటో షేర్ చేసిందని అంటున్నారు. తనపై వస్తోన్న ట్రోలింగ్ పై శివంగి, గోవింద్ నామ్ దేవ్ స్పందించలేదు. గోవింద్ నామ్‌దేవ్ అనేక చిత్రాలలో విలన్ పాత్రలు పోషించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు. 'బ్యాండిట్ క్వీన్', 'సర్ఫరోష్', 'సత్య' వంటి సినిమాలతో ఫేమస్ అయ్యాడు.

## ఒకప్పుడు స్టార్ హీరోయిన్..
# ఇప్పుడు కలెక్టర్ ఆ బ్యూటీ...

సినీరంగంలోకి చైల్డ్ ఆర్టిస్టుగా ప్రవేశించింది. ఆ తర్వాత నటిగా ఎన్నో ఆఫర్స్ అందుకుంటూ అడియన్స్ హృదయాల్లో చోటు సంపాదించుకుంది. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే నటనకు స్వస్తి చెప్పి యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యింది. చివరకు విజయం సాధించింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలో అడుగుపెడతారు చాలా మంది. అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంటారు. కానీ కొందరు మాత్రం అనుకోకుండా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తారు. నటీనటులుగా అడియన్స్ హృదయాల్లో చోటు దక్కించుకుంటారు. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ కెరీర్ మంచి ఫాంలో ఉన్న సమయంలోనే తమ కలల కోసం యాక్టింగ్ నుంచి తప్పుకుంటారు. అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. ఒకప్పుడు ఇండస్ట్రీలో అగ్రకథానాయిక. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించి ఎన్నో సినిమాల్లో నటించింది. కానీ IAS ఆఫీసర్ కావాలనేది ఆమె కల. అందుకోసమే నటన వదిలి యూపీఎస్సీకి ప్రిపేర్ అయ్యింది. చివరకు విజయం సాధించి కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఆమె మరెవరో కాదు.. హెచ్ ఎస్ కీర్తన. హెచ్ ఎస్ కీర్తన.. ఈ పేరు చాలా మందికి తెలియదు. చైల్డ్ ఆర్టిస్టుగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో నటించింది. కానీ సివిల్ సర్వీసెస్‌లో చేరాలని ఆమె కల. చివరకు నటనకు స్వస్తి చెప్పి ఐఏఎస్ అధికారిణి అయింది. మలయాళంలో కర్పూరద గొంబే, గంగాయమునా, ముదిన అలియా, ఉపేంద్ర ఎ వంటి చిత్రాల్లో నటించింది. అప్పట్లో తనదైన నటనతో మెప్పించి జనాలకు దగ్గరయ్యింది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే ఆరు ప్రయత్నాల తర్వాత UPSC పరీక్షలో AIR 167 ర్యాంకింగ్‌ను సాధించింది. నివేదికల ప్రకారం IAS అధికారి కావడానికి ముందు, HS కీర్తన్ కర్ణాటక అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (KAS) పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. 2 సంవత్సరాలు KAS అధికారిగా పనిచేశారు. నటిగా కెరీర్ మంచి ఫాంలో దూసుకుపోతున్న సమయంలో ధైర్యం చేసి రిస్క్ చేసి ఐఏఎస్ ఆఫీసర్ కావాలనే తన కలను నెరవేర్చుకుంది. చివరకు UPSC పరీక్షలో విజయం సాధించి కలెక్టర్ గా విధులు నిర్వహిస్తుంది.





Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com